ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 21.10.2024 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. 16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ప్రధానమంత్రి నరేంద్రమోదీ రేపు రష్యా వెళతారు.
2. 5వ జాతీయ నీటి అవార్డులు 2023ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు న్యూఢిల్లీలో ప్రదానం చేస్తారు.
3. గత దశాబ్ద కాలంగా , భద్రతా దళాల అంకితభావం , సమర్థత కారణంగా దేశం లో శాంతిని నెలకొల్పడంలో విజయం సాధించి నట్టు కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా పేర్కొన్నారు.
4. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రేపటికి మరింత బలపడి బుధవారం నాటికి తుఫానుగా మారుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది.

## PM - MEA RUSSIA VISIT

16వ బ్రిక్స్ సదస్సులో పాల్గొనేందుకు ప్రధాన మంత్రి నరేంద్రమోదీ రేపు రష్యా వెళతారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఆహ్వానం మేరకు మోదీ ఆ దేశంలో పర్యటిస్తారు. ప్రపంచ అభివృద్ధి, భద్రత కోసం బహుపాక్షికత ను బలోపేతం చేయడం ఈ సదస్సు ఇతివృత్తం . ప్రధానమంత్రి రష్యా పర్యటన గురించి విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ న్యూఢిల్లీలో విలేకరులకు వివరిస్తూ... భారతదేశం - బ్రిక్స్ వ్యవస్థాపక సభ్యదేశమని, బ్రిక్స్ ప్రారంభం నుండి దాని కార్యక్రమాలన్నింటిలో భారత్ పాల్గొంటు వస్తోందని చెప్పారు. భారతదేశం బ్రిక్స్‌కు గొప్ప విలువను తీసుకువస్తోందని, ఆర్థిక వృద్ధి, స్థిరమైన అభివృద్ధి, ప్రపంచ పాలనా సంస్కరణలు

వంటి రంగాలలో బ్రిక్స్ ప్రయత్నాలను రూపొందించడంలో భారత్ సహకారం కీలక పాత్ర పోషించిందని మిస్రీ తెలిపారు. అనేక ప్రపంచ సవాళ్లను పరిష్కరించడానికి బ్రిక్స్ కీలక వేదికగా పనిచేస్తుందని, బ్రిక్స్ సహకార యంత్రాంగాల్లో కొత్త బ్రిక్స్ సభ్యులను ఏకీ కతాటి పైకి తీసుకురావడంపై ఈ ఏడాది శిఖరాగ్ర సదస్సు దృష్టి సారించిందని చెప్పారు. రెండు రోజుల శిఖరాగ్ర సమావేశం ఆర్థిక సహకారాన్ని బలోపేతం చేస్తుందని , ఇంధనం, ఆహార భద్రత , ఆరోగ్య సంరక్షణ, యువజన మార్పిడికి సహకారాన్ని ప్రోత్సహిస్తుందని మిస్రీ తెలిపారు. గత ఏడాది జోహన్నెస్‌బర్గ్ స దస్సులో బ్రిక్స్ ను తొలిసారిగా విస్తరించిన తర్వాత జరుగుతున్న తొలి శిఖరాగ్ర సమావేశం ఇదేనని విదేశాంగ కార్యదర్శి తెలిపారు.

**NSD**

**PREZ - NATIONAL WATER AWARD**

5వ జాతీయ నీటి అవార్డులు 2023ని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపు న్యూఢిల్లీలో ప్రదానం చేస్తారు. ఉత్తమ రాష్ట్రం, ఉత్తమ జిల్లా, ఉత్తమ గ్రామ పంచాయతీ, ఉత్తమ పట్టణ స్థానిక సంస్థ, ఉత్తమ నీటి వినియోగదారుల సంఘం, ఉత్తమ పౌర సమాజంతో సహా తొమ్మిది విభాగాల్లో 38 మంది విజేతలను కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ప్రకటించింది. ఉత్తమ రాష్ట్రం విభాగంలో ఒడిశాకు మొదటి బహుమతి లభించింది . ఉత్తరప్రదేశ్ రెండవ స్థానంలో నిలిచింది . గుజరాత్, పుదుచ్చేరి సంయుక్తంగా మూడవ స్థానంలో నిలిచాయి. ప్రతి అవార్డు విజేతకు ప్రశంసా పత్రం, ట్రోఫీతో పాటు నగదు బహుమతులు అందజే స్తారు. జాతీయ స్థాయిలో నీటి నిర్వహణ , నీటి సంరక్షణపై అవగాహన కల్పించేందుకు ప్రభుత్వం సమగ్ర ప్రచారాన్ని చేపడుతున్నట్లు మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

**INDIA - CHINA AGREEMENT**

తూర్పు ల ద్దాఖ్ లోని వాస్తవాధీన రేఖ వెంబడి నిఘా ఏర్పాట్లపై భారత్ , చైనా ఒక ఒప్పందానికి వచ్చాయి. విదేశాంగ కార్యదర్శి విక్రమ్ మిస్రీ న్యూఢిల్లీలో మీడియా కు వివరాలు తెలుపుతూ... ఈ ఒప్పందం 2020లో ప్రారంభమైన ఉద్రిక్తతకు , పరిష్కార మార్గం

చూపుతుందన్నారు. ఇరు పక్షాల మధ్య విస్తృతమైన చర్చల ఫలితంగా సరిహద్దు ప్రాంతాలలో పెట్రోలింగ్ ఏర్పాట్లపై ఒక ఒప్పందం కుదిరిందని చెప్పారు. వివిధ స్థాయిల్లో చైనా మధ్యవర్తులతో భారత్ చర్చలు జరుపుతోందని మిస్రీ తెలిపారు.

**NSD**

**JHARKHAND - JD (U)/LJP LIST**

జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల నేపధ్యంలో జనతాదళ్ (యునైటెడ్), చిరాగ్ పాశ్వాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (ఎల్‌జెపి-ఆర్) పార్టీ అభ్యర్థుల పేర్లను ఈరోజు విడుదల చే శాయి. పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు సంజయ్ కుమార్ ఝా మాట్లాడుతూ ... సరయూ రాయ్ - జంషెడ్‌పూర్ వెస్ట్ నుండి పోటీ చేస్తారని, రాజా పితర్ - తామర్ అసెంబ్లీ నియోజకవర్గం నుండి బరిలో ఉంటారని చెప్పారు. కాగా, ఎల్‌జేపీ (ఆర్) - ఛత్ర స్థానం నుంచి - జనార్దన్ పాశ్వాన్‌కు టికెట్ ఇచ్చింది. ఈ మూడు నియోజకవర్గాల్లో నవంబర్ 13న తొలి దశ పోలింగ్ జరుగుతుంది. ఎన్డీయే కూటమి సీట్ల పంపకం ప్రకారం రెండు సీట్లు జేడీ(యూ) , ఒక సీటు ఎల్జేపీ(ఆర్)కి కేటాయించారు.

**NSD**

**SHAH-POLICE DAY**

మాదక ద్రవ్యాల వ్యాపారం , సైబర్ నేరాలు , చొరబాట్లు, ఉగ్రవాదం, కృత్రిమ మేధస్సు ద్వారా అశాంతిని వ్యాప్తి చేసే టు వంటి సంఘ వ్యతిరేక చర్యలు - దేశ సైనికుల అచంచలమైన సంకల్పం ఎదుట నిలబడలేవని - కేంద్ర హోంమంత్రి అమిత్ షా అన్నారు. ఈరోజు పోలీసు సంస్మరణ దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలోని జాతీయ పోలీసు స్మారకం వద్ద అమరవీరులకు నివాళులర్పించిన సందర్భంగా మాట్లాడుతూ అమిత్ షా... గత దశాబ్ద కాలంగా, భద్రతా దళాల అంకితభావం , సమర్థత కారణంగా దేశం లో శాంతిని నెలకొల్పడంలో విజయం సాధించి నట్టు పేర్కొన్నారు. దశాబ్దాలుగా జమ్మూ కాశ్మీర్ , వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలు , ఈశాన్య ప్రాంతాల్లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిందని అన్నారు . పార్లమెంట్ ఆమోదించిన మూడు కొత్త క్రిమినల్ చట్టాల అమలు ఇప్పటికే అన్ని రాష్ట్రాలు ,

కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రారంభమైందని మంత్రి పేర్కొన్నారు. ఈ చట్టాలు పూర్తి స్థాయిలో అమలైతే దేశంలోని నేర న్యాయ వ్యవస్థ ప్రపంచంలోనే అత్యాధునిక న్యాయ వ్యవస్థగా మారుతుందని అన్నారు. దేశంలో ఏ మూలన నమోదైన నేరానికైనా మూడేళ్లలోగా న్యాయం జరుగుతుందని చెప్పారు. పోలీసు సిబ్బంది సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రారంభించిన పథకాలను వివరిస్తూ మంత్రి... ఆయుష్మాన్ సిఏపిఎఫ్ పథకం ద్వారా 41 లక్షలకు పైగా కార్డులు పంపిణీ చేశామని , సుమారు 1422 కోట్ల రూపాయల విలువైన 13 లక్షల క్లెయిమ్‌లను పరిష్కరించామని తెలిపారు.

**NSD**

**CM POLICE:**

తెలంగాణ రాష్ట్రంలోని పోలీసు బలగాలు దేశంలో చట్టం అమలు చేసే సంస్థలకు ఆదర్శప్రాయంగా నిలిచాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఈరోజు గోషామహల్ లోని అమరవీరుల స్మారక స్థూపం వద్ద రేవంత్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ... శాంతిభద్రతలు రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తాయని అన్నారు. శాంతి భద్రతల నిర్వహణలో తెలంగాణ పోలీసులు రాజీలేని నిబద్ధతతో తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి పనిచేస్తున్నారని అభినందించారు. అమరులైన పోలీస్ అధికారుల కుటుంబాలకు ప్రభుత్వం తమ మద్దతుని స్తుందని హామీ ఇచ్చారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పోలీసులు సామాజికంగా వస్తున్న మార్పులకు అనుగుణంగా అప్రమత్తతో ఉండాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణాను నివారించేందుకు అవసరమైన సహాయాన్ని తమ ప్రభుత్వం అవసరమైన సహాయాన్ని అందిస్తుందని అన్నారు. విధి నిర్వహణలో మరణించిన పోలీస్ అధికారుల కుటుంబాలకు నూతన పరిహారం ప్యాకేజిని ప్రకటించారు.

**MIDDAY**

**IMD**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం రే పచికి మరింత బలపడి బుధవారం నాటికి తుఫానుగా మారుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. దీని ప్రభావంతో ఒడిశాలోని పూరీ , పశ్చిమ బెంగాల్‌లోని సాగర్ ద్వీపం మధ్య గంటకు 120 కి.మీ వేగంతో గాలులు వీ స్తాయని, ఒడిశాలోని కొన్ని ప్రాంతాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో మత్స్యకారులు సముద్రం లో చేపల వేట నుంచి వెనక్కి తిరిగి రావాలని సూచించిం ది. దానా తుపాను దృష్ట్యా , ఒడిశా ప్రభుత్వం తీరప్రాంత జిల్లాల్లోని లోతట్టు ప్రాంతాల్లో నివసించే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టింది.

**NSD**

**WEATHER:**

తెలంగాణలో రాగల 24 గంటల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గల ప్రాంతాల్లో కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ శాఖ తెలిపింది. రాష్ట్రంలో రాబోయే 3 రోజుల్లో కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

**PN**

## PM - MEA RUSSIA VISIT

Prime Minister Narendra Modi will visit Russia from tomorrow to attend the 16th BRICS Summit. Mr Modi is visiting Russia at the invitation of Russian President Vladimir Putin. The theme of this edition of the Summit is Strengthening Multilateralism For Just Global Development And Security. Briefing reporters in New Delhi on Prime Minister’s visit to Russia, Foreign Secretary Vikram Misri said, Mr Modi will depart for Kazan tomorrow to attend the summit. He said, India is a founding member of BRICS and has participated in all of its activities, initiatives and engagements since its inception. Mr Misri highlighted that India brings great value to BRICS and its contributions have played a vital role in shaping BRICS' efforts in areas such as economic growth, sustainable development and global governance reforms. The Foreign Secretary said, the BRICS serves as a vital platform to tackle a range of global challenges. He said, the focus of this year's